క్లుప్తంగా

అరట్లకోట చర్చిలో వస్త్రాల పంపిణీ



అరట్లకోట చర్చిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న రాయి రమేష్ దంపతులు

పాయకరావుపేట: కొత్త సంవత్సరం సందర్భంగా అరట్లకోట గ్రామంలో ఏఎంబీ చర్చిలో ప్రార్థనకు వచ్చిన పెద్ద సంఖ్యలో క్రైస్తవులకు బుధవారం చర్చి పాస్టర్ గెద్దం జయనాథ్ కుమార్ దేవుని సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా పాటలు, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘ వ్యవస్థాపకుడు రాయి రమేష్ బాబు, సమత దంపతులు సంఘ విశ్వాసులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

10 మంది పేకాటరాయుళ్లపై కేసు

మునగపాక: మండలంలోని చెర్లోపాలెం శివారు పేకాడుతున్న పది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పి.ప్రసాదరావు తెలిపారు. మంగళవారం రాత్రి చెర్లోపాలెం శివారులో పేకాడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న పది మందితో పాటు వారి నుంచి రూ.23,850 నగదు స్వాధీనం చేసుకున్నారు. 5 బైక్‌లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

కోలాటం కళాకారులకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న జ్యోతికుమార్

ఎస్.రాయవరం: కొత్త సంవత్సరం సందర్భంగా ఎస్.రాయవరం గ్రామంలో కోలాటం ఆడుతున్న 50 మంది మహిళా కళాకారులకు గోకులపాడు యూత్ సంఘ నాయకుడు లింగంపల్లి జ్యోతికుమార్ బుధవారం చీరలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక ప్రత్యేక ఉంటుందని, వాటిపై దృష్టి పెడితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



కోటవురట్లలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌తో యూనియన్ ప్రతినిధులు

కోటవురట్ల: ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పోరాడే యూనియన్ పీఆర్‌టీయూ అని ఎంఈవో రామారావు కొనియాడారు. స్థానిక ఎమ్మార్సీ వద్ద పీఆర్‌టీయూ 2025 సంవత్సరపు క్యాలెండర్, డైరీని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో యూనియన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్లా, ప్రతాప్, కార్యవర్గ సభ్యులు డేవిడ్, గంగాధర్, అప్పారావు, హేమలత, శ్రీను, సత్యనారాయణ, రామారావు, అప్పలరాజు, రమణ, రామకృష్ణ పాల్గొన్నారు.

28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి



సర్టిఫికెట్లు ఆన్‌లైన్ చేస్తున్న అధికారి సుభాషిణి

అనకాపల్లి: ప్రభుత్వ పింఛన్‌దారులు ఈ నెల 28వ తేదీలోపు లైఫ్ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డాది జగన్నాథరావు తెలిపారు. స్థానిక మెయిన్‌రోడ్డులోని జిల్లా ఖజానాధికారి కార్యాలయంలో అధికారి వి.ఎల్.సుభాషిణికి సంఘం సభ్యులు లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పింఛన్‌దారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న సర్టిఫికెట్ల ప్రింటెడ్ కాపీలను జిల్లా ఖజానాశాఖ కార్యాలయంలో అందజేయాలని అధికారి సుభాషిణి తెలిపారన్నారు. లేనిపక్షంలో మార్చి 1 నుంచి ప్రభుత్వ పింఛన్ నిలిపివేస్తారని చెప్పారు.

పట్టుదలతోనే పదిలం

ఓ విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నా, ఉన్నత చదువులకు బీజం పడాలన్నా పదో తరగతి ఎంతో కీలకం. ఇక్కడ తప్పటడుగులు పడ్డాయంటే జీవితమే మలుపు తిరిగిపోతుంది. సరిగ్గా ఇక్కడే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థిని మంచి మార్గంలో పెట్టాల్సిన అవసరం ఉంది. విద్యార్థిని ఓ కంట కనిపెడుతూ పట్టుదలను పెంచుతూ వారి జీవితంలో ఉన్నత స్థాయికి చేరేలా మార్గం సుగమం చేయాలి. పది పరీక్షల గట్టును సురక్షితంగా సునాయాసంగా దాటేలా ప్రణాళిక చేయాలి. ఇందుకు విద్యా శాఖ కూడా ప్రత్యేక దృష్టి సారించింది. సర్కారు బడుల్లో పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల ప్రణాళికను ప్రవేశపెట్టింది. పది'ంతల శ్రద్ధతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.



- పదో తరగతిలో **ఉత్తమ ఫలితాల** కోసం కసరత్తు.
- 100 రోజుల **ప్రణాళికతో** ప్రత్యేక శిక్షణ
- ఉదయం, సాయం**త్రం అదనపు** తరగతుల నిర్వ**హణ**
- ఉపాధ్యాయుల **ప్రత్యేక శ్రద్ధ..** పర్యవేక్షిస్తున్న **ఎంఈవోలు**

కోటవురట్ల: పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఖరారు కావడంతో ప్రత్యేక తరగతుల నిర్వహణపై దృష్టిసారించారు. మంచి మార్కులతో పాటు విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. విద్యా శాఖ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో వంద రోజుల ప్రణాళికను డిసెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మెరిట్ విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించేలా, వెనుకబడిన విద్యార్థులు ముందుకు సాగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రెండో శనివారం, ఆదివారాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం అదనంగా ఒక గంట పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సెలవు దినాలలో సైతం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక శిక్షణతో విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంచడంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందేలా ఉపాధ్యాయులు తర్ఫీదునిస్తున్నారు. రాత్రి వేళ భోజనం సైతం పెడుతున్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే ఖరారు చేశారు. ఈ ఏడాది మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు.



జల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో ప్రత్యేక తరగతి

6 పాఠశాలల నుంచి..

కోటవురట్ల మండలంలో ఆరు పాఠశాలల నుంచి పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు హాజరుకానున్నారు. జల్లూరు, కె.వెంకటాపురం, పాములవాక జెడ్పీ హైస్కూళ్లు, కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోటవురట్ల జెడ్పీ బాలికోన్నత పాఠశాల, కేజీబీవీల నుంచి 432 మంది, రెండు ప్రైవేటు పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు కాగా.. మొత్తం 452 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు.

100 రోజుల ప్రణాళిక

డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డ్(డీసీఈబీ) ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికను తయారు చేశారు. ఏ రోజు ఏ సబ్జెక్ట్, ఏ చాప్టర్ చదవాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేశారు. దీనిని పాఠశాలలకు పంపించారు.

గత ఏడాది మెరుపులు

గత ఏడాదికి మించి ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గత ఏడాది కేజీబీవీ శతం శాతం ఉత్తీర్ణత సాధించగా.. కోటవురట్ల జెడ్పీ బాలికోన్నత పాఠశాల 97 శాతం, జల్లూరు, కె.వెంకటాపురం జెడ్పీ హైస్కూల్స్ 90 శాతం, కోటవురట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 86 శాతం, పాములవాక జెడ్పీ హైస్కూల్ 71 శాతం ఉత్తీర్ణత సాధించాయి. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో ప్రత్యేక తరగతుల ద్వారా అన్ని పాఠశాలల్లో శత శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ప్రత్యేక తరగతులను ఎంఈవోలు రామారావు, శ్రీజోష్ పర్యవేక్షిస్తూ సలహాలు, సూచనలు అందిస్తున్నారు. మరి మంచి ఫలితాలు సాధించాలని మనమూ ఆశిద్దాం..



జల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో రాత్రి వేళ భోజనం చేస్తున్న విద్యార్థులు

డౌట్స్ క్లియర్ అవుతున్నాయి..

మాకు రాత్రి 8 గంటల వరకు స్పెషల్ క్లాసెస్ పెడుతున్నారు. ఏ సబ్జెక్టులో అయినా డౌట్స్ ఉంటే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో వివరిస్తున్నారు. మాతో చదివిస్తూ ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు. మాలో పట్టుదల పెరగడంతో పాటు ఆత్మవిశ్వాసం వచ్చింది.



– వై.ఫణీశ్వరి, పదో తరగతి విద్యార్థిని, జల్లూరు

శత శాతం సాధనకు కృషి



మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల నుంచి శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు వంద రోజులు ప్రణాళిక బాగా ఉపయోగపడుతోంది. ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సహకారం అందిస్తున్నారు. జల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో మిగతా పాఠశాలలకు భిన్నంగా తల్లిదండ్రుల సమ్మతంతో రాత్రి 8 గంటలకు వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లలను చదివిస్తున్నారు.

– టి.రామారావు, ఎంఈవో–1

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు..



పదో తరగతిలో మంచి మార్కులు రావాలని ఉపాధ్యాయులు మంచి శ్రద్ధ తీసుకుంటున్నారు. మాకు ప్రత్యేక తరగతులతో మంచి శిక్షణ ఇస్తున్నారు. పాఠ్యాంశాల్లో సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నారు.

– ఎస్.నూకేష్, పదో తరగతి విద్యార్థి, జల్లూరు

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

అచ్యుతాపురం: భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము డిమాండ్ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలోని హరిపాలెం, అచ్యుతాపురం, పూడిమడక, దోసూరు గ్రామాల్లో కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు అందజేయాలన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు ప్రభుత్వం వైద్యం అందించడంతో పాటు ఈఎస్‌ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజాన అప్పలనాయుడు, శ్రీను, రమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఎస్.రాయవరం: భవన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకుడు ఎం.సత్యనారాయణ డిమాండ్ చేశారు. పెట్టుగోళ్లపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉచిత హామీలు ఎన్నో ఇచ్చిందని, ఇప్పుడు భవన నిర్మాణ కార్మికుల ఊసే తేవడం లేదన్నారు. 1214 మెమోను రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బీమా నగదును విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమణ, గోవిందు, నూకరాజు, అప్పారావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులతో సీపీఎం జిల్లా కమిటీ నాయకుడు ఎం.సత్యనారాయణ

చేతిబోరుకు శంకుస్థాపన



బోరుకు శంకుస్థాపన చేసిన శ్రీనివాసరావు, రైతులు

కోటవురట్ల: పాములవాకలోని ముత్యాలమ్మ గరువులో బుధవారం చేతిబోరుకు శంకుస్థాపన చేశారు. మాజీ సర్పంచ్ కిల్లాడ శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు కన్నూరు గోవిందు, కన్నూరు పోతురాజు, కూండ్రపు నాగబాబు, కూండ్రపు రమణలకు చెందిన పొలాల వద్ద మంచినీటి సమస్య ఉండడంతో గతంలో చేతిబోరుకు దరఖాస్తు చేసినట్టు తెలిపారు. మంజూరు కావడంతో పనులను ప్రారంభించారని తెలిపారు.

నేడు రెవెన్యూ సదస్సు

మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాకలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగే ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



కె.వెంకటాపురంలో మేలుకొలుపు చేస్తున్న భక్తులు



దోసూరు శివారు గండివానిపాలెంలో మేలుకొలుపు నిర్వహిస్తున్న భక్తులు

అచ్యుతాపురం: ధనుర్మాసం విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసమని సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారకుడు కొల్లి అప్పారావు అన్నారు. అచ్యుతాపురం మండలం దోసూరు శివారు గండివానిపాలెంలో బుధవారం నిర్వహించిన మేలుకొలుపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ధనుర్మాసం విశిష్టతను వివరించారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన నాటి నుంచి ఉత్తరాయనం మొదలవుతుందని తెలిపారు. గోదాదేవి ధనుర్మాసం అంతా స్వామిని కీర్తించి స్వామిని చేరిందన్నారు. ధనుర్మాసంలో తెల్లవారు జామున చేసే మేలుకొలుపులు, నామ సంకీర్తన చాలా మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గండి అప్పారావు, రాజు, రవి, గండి సురేశ్, నాయుడు, దేవి, రాజేశ్వరి, సబ్బవరపు చిన్నికృష్ణ, ఆత్మకూరు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: కె.వెంకటాపురంలో బుధవారం మేలుకొలుపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామునే రామాలయానికి చేరుకున్న భక్తులు పూజలు చేసిన అనంతరం వీధుల్లో రామనామ సంకీర్తన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కంబాల జోగులకు శుభాకాంక్షలు తెలుపుతున్న చిక్కాల రామారావు



వీసం రామకృష్ణకు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు



జోగులును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు సీతారామరాజు, తదితరులు

పాయకరావుపేట: నూతన సంవత్సరం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కేకులు కట్ చేసి, స్వీట్లు తినిపించుకుని కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంబాల జోగులను పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అడ్డురోడ్డులోని కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెంటకోటలోని చిక్కాల రామారావు ఇంటికి పలువురు పార్టీ నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వంగలపూడి రామారావు, గెద్దమూరి శ్రీనివాసరావు, కోడ కోటేశ్వరరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు, జగతా శ్రీను, కోనే పుత్రరావు, పెనుమత్స నాగేశ్వరరావు, దేవవరపు రమణారావు, మానేపల్లి సత్యనారాయణ, కోనేటి పద్మారావు, సూరకాసులు సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వీసం రామకృష్ణ తన ఇంటి వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పాపారావు, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, బి.ఆనందరావు, తళ్ల రోహిణీ భార్గవ్, సురేష్‌వర్మ, నాయకులు రత్నకుమారి, వెదుళ్ల రమణ, కర్రి రాజబాబు, చందిన కొండలరావు, కర్రి శ్రీను, అల్లు రమణ, జి.నర్సింహమూర్తి, ఉప సర్పంచ్‌లు వేగేశ్న చంటి, వీసం రాజు, ఎంపీటీసీలు తిరుపతి రావు, బచ్చలరాజు, నిట్ల గోవిందు, కొల్నాటి బుజ్జి, తోట సత్తిబాబు, తంగెళ్ల కృష్ణ, నీటి సంఘం చైర్మన్‌లు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్, ఐసీడీఎస్, వ్యవసాయ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, తదితరులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

- ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మలకు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నక్కపల్లి, రాజయ్యపేట గ్రామాలకు వెళ్లి ఎంపీపీ, జెడ్పీటీసీలను దుశ్శాలువాలతో సత్కరించారు.

కోటవురట్ల: నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు నివాసాలలో సందడి వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు నివాసంలో అభిమానులు కేక్ కట్ చేసి ఆయనను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

- అడ్డురోడ్డులోని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నివాసానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు తరలివెళ్లారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, సర్పంచ్ కొరుప్రోలు శివకుమార్, మాజీ సర్పంచ్ గెంజి రమణ, పార్టీ నాయకులు గొల్లు చిట్టిబాబు, అల్లు కిషోర్, కొరుప్రోలు రమణ, బాబులు, కొమారు రమణ, తదితరులు మాజీ ఎమ్మెల్యే జోగులును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పాయకరావుపేట: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పాండురంగ దేవస్థానం, రాజుగారిబీడులోని వేంకటేశ్వరస్వామి ఆలయం, బృందావనంలోని దుర్గాలమ్మ ఆలయం, సాయిబాబా, శ్రీకృష్ణ, ఆంజనేయస్వామి, సుబ్రమణ్యస్వామికి పూజలు నిర్వహించారు. పాండురంగ ఆలయంలో కృష్ణుని వేషధారణలో యువతీ యువకుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది.

ప్రజలు సుఖశాంతులతో మెలగాలి

ఎస్.రాయవరం: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో మెలగాలని వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆకాంక్షించారు. అడ్డురోడ్డులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటవురట్ల, పాయకరావుపేట మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు వచ్చి జోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజును సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పాయకరావుపేట పాండురంగ ఆలయంలో చిన్నారుల కోలాటం సందడి



వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌ను సత్కరిస్తున్న సిరసపల్లి సర్పంచ్ ధనలక్ష్మి



జెడ్పీటీసీ సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో జయప్రకాష్‌రావు



ఎంపీపీ మళ్ల జయలక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో ఉషారాణి, ఉద్యోగులు



మునగపాకలో ఆకట్టుకున్న సంగీత విభావరి

ఎంపీపీలు కోన లోవలక్ష్మి, రత్నం, జెడ్పీటీసీలు కాకర దేవి, గోసల కాసులమ్మ, పార్టీ పాయకరావుపేట, నక్కపల్లి మండలాల అధ్యక్షులు చిక్కాల రామరావు, శీరం నరసింహమూర్తి, పార్టీ జిల్లా కమిటీ మెంబర్ కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు దూళి శ్రీనుబాబు, కర్రి సత్యనారాయణ, కోశెట్టి వెంకటరమణ, గాడి అప్పలనరసింహ, పాలపర్తి పాపారావు, పార్టీ నాయకులు వెదుళ్ల బంగారి, మధువర్మ, గరగా శ్రీనివాసరావు, అల్లం చిట్టిబాబు, వియ్యపు వరహాలు, చొప్పా రాజు, అద్దేపల్లి నూకునాయుడు, బాలం సూరిబాబు, జోగి రాజు, చేపల రాజు, చోడిపల్లి గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: జెడ్పీటీసీ సభ్యుడు లంక సూర్యానారాయణకు ఎంపీడీవో ఎ.జయప్రకాష్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవోఆర్డీ సిహెచ్.చంద్రశేఖర్, మండల పరిషత్ సూపరింటెండెంట్ వర్రాజు, ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మునగపాక: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సందడి చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్‌కు పలువురు నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మునగపాకలో ఓం శాంతి ప్రతినిధులు రూపొందించిన క్యాలెండర్‌ను ప్రసాద్ ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి తదితరులకు మండల స్థాయి అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ ఆదిమహేశ్వరరావులకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు శుభాకాంక్షల వెల్లువ

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణ, గ్రామీణ ప్రజలు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం రాత్రి 10 నుంచి అర్ధరాత్రి నుంచి 12 గంటల వరకు యువకులు, మహిళలు, చిన్న, పెద్ద అన్న తారతమ్యం లేకుండా వీధుల్లో నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. కొందరు కుటుంబ సభ్యులతో కలిసి కేకులు కోస్తూ స్నేహితులు, బంధువులకు పంచి పెట్టారు. మహిళలు కొత్త సంవత్సరం సందర్భంగా తమ ఇళ్ల వద్ద రంగురంగుల ముగ్గులు వేశారు. బుధవారం యలమంచిలి పట్టణం, మండలంలోని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండకర్ల గెస్ట్ హౌస్‌కు వెళ్లి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వర్రావు, అర్రెపు సత్య గుప్తా, దూది నర్సింహమూర్తి, పిల్లా త్రినాథరావు, రాజాన శ్రీను తదితరులు కన్నబాబురాజును కలిసిన వారిలో ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజుతో యలమంచిలి వైఎస్సార్‌సీపీ నాయకులు